# ఆంధ్రనామ వైపరీత్య సంగ్రహము

మండపాక
రాజేశ్వర శాస్త్రి

అతని ముద్దు పేరు చిట్టిబాబు. తల్లి 'నాయనా చిట్టీ' అని కూడా పిలుస్తుంది. తండ్రి బాల్యంలోనే గతించగా, మేనమామా తల్లీ భూమిమీద రాబడి పొదుపు చేస్తూ, తనూ తమ్ముడూ చెల్లీ ఏలోపమూ పడకుండా చదువుసంధ్యలు చెప్పించారు. ఇట్టే బి.యిడి. అయి, చిట్టిబాబు ఉద్యోగం—ఉన్నత పాఠశాలలో మాస్టరీ—చేస్తున్నాడు. తమ్ముడు ఇంటరూ, చెల్లి ఐదోఫారమూ చదువుతున్నారు. 'చిట్టిమాస్టారు'కు ఈమధ్య ఇవీ అవీ సంబంధాలొస్తున్నవి కాని, 'ఎందుకీ తొందర' అంటూ వాయిదా వేస్తూ వస్తున్నాడు. తనకు ఆడపిల్లలు లేకగాని, మేనమామ ఇలా మానూ ఊరుకొనేవాడా? ఆఖరికి ఎలాగైతేయేం, క్రిందటిరోజే ఓ మాంచి సంబంధం తటస్థమైంది. అమ్మా, మామా ఆలోచించారు. ప్రైవేటుగా పిలను చూసుకున్నారు. కట్నాలూ ఖరామత్తులూ తమ హుందాకు తగ్గట్టుగానే ఉన్నాయి ఆవుదయమే పిల్లను చూచుకోవడానికి చిట్టిబాబు సిద్ధం కావాలి. అందుకే పిల్లను వాళ్ళ పినతండ్రిగారింటికి 'మాపులతంతు'కు తీసుకు వచ్చేరట.

చిట్టిబాబు ఫాంటూ, షర్టూ, టై గట్రా వేసుకొని ఒత్తుగా పెరిగిన క్రాపు జుత్తు యథాశక్తిగా దువ్వి, నడవలో పడకకుర్చీలో చేరబడి దినపత్రిక చూస్తున్నాడు.

మందేశ్వర్రావు కళేబరం ఊపుకుంటూ లోపలికి వచ్చేడు. మందేశం, చిట్టిబాబూ పాతస్నేహితులు లెండి.

"హల్లో, మిస్టర్ చిట్టి పంతుల్" అన్నాడు మందేశం. "ఏమిట్రోయ్ విశేషం తెల్లారకముందే పెళ్ళికొడుకులా తయారై కూచున్నావ్?"

"అయం విశేషః ఇత్యమరః - అన్నట్లు మందేశం భాయ్, వీధి గుమ్మంలో కాస్త పక్కకి తిరిగేవా లేదా? కళేబరం దూరిందో లేదో అనీ—"

"మనుషులు, మనుషులు! కాస్త వొళ్ళున్నవాణ్ణి చూస్తే కళ్ళుగుట్టే 'నిర్జీవపి పేలికలు!"

"తగ్గరా మందేశం, తగ్గరా. హాస్యాన్ని క్షమిస్తున్నా. నా మేకప్పెట్లా? ఇప్పుడు పెళ్ళిమాపుల కెళ్ళాల్రా."

"చెప్పవు మరి! శ్రీథియర్స్ని అంతా విచిత్రంగా వుందే! పెళ్ళొద్దు మొర్రో అంటూనిన్నా యివాళా-అంటే ఆజ్ కల్—గోలెడుతూ ఉండేవాడివే!"

"ఏం జెయ్యమంటావ్ మరి, అమ్మా వాళ్ళూ పీకమీద కూచుంటే? ఇహ, కాబోయే అర్ధాంగిని కళ్ళారా చూసుకోవాలిగదరా!"

"వా, వా! అదీపాయింటు!-కాని-"

"కానీ ఏమిట్రో, కానీ నయాపైసానూ?"

"ఒరే, చిటినాయినా, ఒకటి చెప్తా వింటావా? నువ్వు మాత్రం నాలాగు తొందరపడకు సుమా. పిల్లాన్ని బాగా చూసుకో, కాదనను. తరవాత సావకాశంగా ఆలోచించు."

"నీకేం దిగదిసిందిరా, తొందరపడ్డానంటావు? అప్సరసను చేసుకొని హాయిగా స్వర్గభోగం బనుభవించుచు ఆనందడోలికలలో నుర్రూతలూగుచున్నావు."

"కాదననురా, నీ గ్రాంథికనోటివాక్యాన నాకలాగే జరగనీ. కాని—వాళ్ళ పేర్లు కూలా, మా అత్తవారింట్లో ఇంటిల్లిపాదికీ ఆపేర్లేమిట్రా!"

"ఏమిటొచ్చిందిరోయ్, వాళ్ళ పేర్లకి?"

"వినరా. మా మామపేరు చినతిమ్మయ్య పంతులు. అత్తపేరు అలిమేలుమంగ తాయారు"

"కూతురు పేరు చూడికుడత్తనాంచారు కాయగద!"

"అలా ఐతే వరస సరేపోను. గ్రహచారం! కూతురి పేరు ఝూన్సీ లక్ష్మీభాయి."

"వీళ్ళ యీ స్టటిక్ సెన్సు కూలా. ఈ తెలుగువాళ్ళకిదేం తెగులురా! ఇతర రాష్ట్రాలవాళ్ళ పేర్లు కుంకటివేరునుంచి కొసకొమ్మదాకా అపశంగానే పెట్టేసుకొని మరీ పలుకుతారు! బాలగంగాధర్ తిలక్కట—సురేంద్రనాథ్ బెనర్జీట—ఆఁ! ఇవి తెలుగుపేర్లేనా? ఓరి వీళ్ళ పేర్లులూ వీళ్ళూనూ! రఘుపతి వెంకటరత్నంనాయుడట—ఇదో బ్రాహ్మణకుర్రవాడికి పెట్టిన పేరటసుమా-గోపాలకృష్ణ గోఖేలట - తెలుగు ఇంటి పేర్లతోసహా మరీనీ! ఇంకా నెహ్రూ పూర్తిపేరూ, గాంధీగారి పూర్తిపేరూ ఇప్పుడే పెట్టేసుకుంటున్నారు-వీళ్ళ దేశభక్తి యిదైపోనూ. ఏదీ, ఒక్క మహారాష్ట్రం వాడినైనా, బంగాళీవాణ్ణయినా, హిందూస్థానీవాణ్ణయినా చూపించు, మన తెలుగు పేర్లుంచుకున్న వాణ్ణి?"

ఇంతలో లోపలితలుపు తోసుకుంటూ చిట్టిబాబు తల్లి వచ్చింది.

"ఏమిట్రా, ఆనోళ్ళు—ఎప్పుడొచ్చావురా మందేశం బాబూ?"

"ఇదుగో, ఇదేరావడం" అన్నాడు మందేశం.

"ఏమీ లేదే అమ్మా" అన్నాడు చిట్టిబాబు. "అన్నట్టు అమ్మా, నీ పేరేమిటచప్పగా మీవాళ్ళలా పెట్టేసేరు?"

"నా పేరు గవరమ్మరా, బంగారంలాంటి పేరు. గౌరీపార్వతీ అన్నమాట."

"ఇప్పటి ఫాషన్లు వేరమ్మా దొడ్డమ్మా" అన్నాడు మందేశం. "ఇప్పటివాళ్ళు గిరిబాల, లలితకుమారి, వనజాక్షి, పద్మావతి—"

"హోరి మందన్నా, నువ్వింకా పెరటి వెనకాలే ఉన్నావురోయి" అన్నాడు చిట్టిబాబు. "ఇప్పటి ఫాషను సినిమా తారల పేర్లే పెట్టేసుకోవడం—అంజలి, సూర్యకుమారి, కృష్ణవేణి, డిటో కుమారి (సావిత్రి పేరు పాటకజనాల్లో జాస్తీ లెండి) ఇవి ఆడపిల్లల అప్టుడేటు పేరు! ఈమధ్య వోయిద్దరాడపిల్లలు—అక్కచెల్లెళ్ళకి-ఏం చెప్పను! లతా మంగేష్కరు, ఆమె చెల్లెలూ పేర్లు పెట్టేసి ఊరుకున్నారట!—అన్నట్టు, మై డియర్ మేనమామా, నీ పేరేమిటోయ్, ఎక్కడా కనివినీ యెరుగని పేరొకటి తగిల్చేసేరు!"

అప్పుడే చిట్టిబాబు మేనమామ లోపలికి వస్తున్నాడు.

"నా పేరు భాగీరావురా. 'వ్యాఘ్రేశ్వ

(40-వ పేజీ చూడండి)

# త్యాగరాజస్వామి

త్యాగయ్యకు తంజావూరి మహారాజు, కనకాభిషేకము చేయాలనుకొని కబురంపారు. అయితే వారు దానికి ఒప్పుకోలేదు. అపుడు కల్యాణిరాగములో "నిధి చాల సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా..." అనే కీర్తన ఆలాపించారు.

త్యాగరాజుకు వృద్ధాప్యం వచ్చింది. ద్వితీయకళత్రంకూడా మరణించింది. భార్యా వియోగానంతరం త్యాగరాజు సన్యాసిగా మారారు. సన్యాసిగా వున్నపుడు తమకు ఇంకను ముక్తి ఆసన్నంకాలేదని ఖేదపడే వారు. ఇలావుండగా ఒకనాడు స్వప్నంలో రాముడు కనిపించి ఇంక అయిదురోజులలో (అనగా పదిపూటల తర్వాత) నిన్ను నాలోనికి తీసుకుంటానని చెప్పి అంతర్ధానమయ్యాడు.

పదిపూటలుపూర్తికావచ్చాయి. ఒకనాడు తమ శిష్యులతో పుష్య బహుళ పంచమి నాడు ఒక విశేషం జరుగుతుందని చెప్పారు. పది పూటలూ పూర్తయినాయి. మామూలు ప్రకారం, త్యాగరాజు తమ శిష్యులతో కూడి భజన చేస్తున్నారు. భజనఆఖరుసారిగా ధన్యాసిరాగంలో "శ్యామసుందరాంగ, సకల శక్తియూ నీవేరా." అనే కీర్తనను పాడారు. పాట పూర్తికాగానే వారి కపాలము విచ్ఛిన్నమయినది. దానిలోనుంచి ఒక జ్యోతి వెలికి వచ్చి శ్రీరామ విగ్రహంలో ప్రవేశించింది. శ్రీ త్యాగరాజస్వామి శ్రీరామునిలో ఐక్యము పొందారు. తరువాత వారు తమ శిష్యులలో ఒకరికి, స్వప్నంలో కనిపించి, తమ జీవము ఏకాదశి నాటివరకు పుణ్యక్షేత్రాలు దర్శించి, ఆ తరువాత పూర్ణసిద్ధి పొందుతుందని తమ కీర్తనలను సుమారు 50 ఏళ్లవరకు ప్రచారము చేయవద్దనీ చెప్పారు.

త్యాగరాజస్వామి ఇంగ్లీషు నెలల ప్రకారం 1847 జనవరి 6 వ తేదీన సిద్ధి పొందారు.

సిద్ధిపొందిన 50 ఏళ్ళ తర్వాత ఆయన వర్ధంతి ఉత్సవాలు ఆరంభమయినాయి. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం పుష్య బహుళ పంచమి మొదలు మూడు దినములు తిరువయ్యారులో ఆయన వర్ధంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. అదే విధంగా ఈ సంవత్సరంకూడ పుష్య బహుళ పంచమి నుంచి, అనగా జనవరి 10 తేదినుంచి మూడు రోజులు ఆ ఉత్సవాలు జరిగినవి. గొప్ప, గొప్ప, విద్వాంసులు అక్కడ సమావేశమై సంగీత కచేరీలు జరిపారు. అక్కడ వైభవం చూడవలసిందే కాని, వ్రాయనలవి కాదు. ★

# ఆంధ్రనామ వైపరీత్య సంగ్రహము

(26-వ పేజీ తరువాయి)

రావు' అన్నమాట. ఒరిస్సా కొండల్లో ఉన్న ఓ దేవత పేర్రా."

అందరూ అకారణంగా విరగబడినవ్వేరు.

"ఒరే అబ్బాయిలూ" అన్నాడు బాగీరావు. ఈ భూప్రపంచంలో వున్న నరమానవులందర్లోకీ తెలుగువాళ్ళ పేరే తలాతోకా లేకుండా ఉంటాయ్రా, పేర్లమాట అలా వుంచి, ఇళ్ళ పేర్లు మరీ ఘోరం గదరా. ధనియాలవారు, మిరియాలవారు, జీలకర్రవారు, శొంఠివారు, మిరపకాయలవారు, పచ్చిమిర్చివారు, అల్లంవారు. మామిడల్లంవారు, బెల్లం వారు—"

"కూరగాయలో?" అన్నాడు మందేశం.

"వంకాయలవారు, బెండకాయలవారు, బీరకాయలవారు, చింతకాయలవారు, తోటకూరవారు,—"

చిట్టికూడా ఈధోణిలోపడ్డాడు. వెంటనే అందుకున్నాడు. "చింతావారు, రెండు చింతలవారు, మామిడివారు, వేపావారు, జమ్మివారు, తుమ్మలవారు, కాంగ్రేగు వారు, మల్లెలవారు, తెల్లాకులవారు, చెరుకు వారు—"

గవరమ్మ పకాలున నవ్వింది. "బావుందర్రా మీవరస! అష్టాచెమ్మ ఆటలాగు. మరి, అన్నంవారు, అంబటివారూనో? కసూరివారో? కర్పూరంవారో?"

"హమ్మదొడ్డమ్మా, నీకూ డా తెలుగింటి పేర్లలో తమాషా బాగా అర్థమైందే!" అంటూ మందేశం కలిపాడు: "చోడివారు, కందులవారు, నువ్వులవారు, జొన్నలవారు, చేబియ్యంవారు,—"

చిట్టి వెంటనే అందుకున్నాడు. "బుర్రా వారు, పిలకావారు, చేవులవారు, మీసాల వారు, కాళ్ళవారు,—"

తనేం తక్కువ తినలేదన్నట్టు తక్షణం అందుకున్నాడు బాగీరావు: "నూతుల వారు, కోనేటివారు, సముద్రాల వారు, యర్రగుంట్లవారు, కుమ్మరగుంట్ల వారు—"

నవ్వుతూ శ్రుతి కలిపింది గవరమ్మ: 'కోడు కులవారు కోడుకుళ్లవారు, తాతావారు, నడిమింటివారు, పెద్దింటివారు, పిన్నింటివారు, మేడావారు, పాకలవారు, తాళ్ళపాకవారు, అదపాకవారు, వైద్యులవారు, కత్తులవారు, సూరకత్తులవారు, టపాకులవారు, మంత్రివాదివారు, మంత్రాలవారు, కోత్రివారు—"

"వారేవా?" అన్నాడు చిట్టి. "ఇవీ రాసు కోండి-ఓపికుంటే: "పొట్టివారు, పొడుగువారు, వల్లవారు, కర్రివారు, ధవళవారు, కపిలవారు—"

"బలే బలే!" అన్నాడు బాగీరావు. "ఇవి కూడా లిస్టులో చేర్చండి: "ఆవులవారు, గేదెలవారు, గొర్రెలవారు, మేకావారు, ఏనుగువారు, గుర్రంవారు, బర్రెలవారు— ఇహ చాలించండ్రా ఊపిరందకుండావుంది. మన ఆంధ్రా జీనియస్సంతా ఇంటిపేర్లూ వొంటిపేర్లలోనే వెలిగిపోతూంది! ఇదిలా వుంచండి. ఇహ పెళ్లిచూపులమాట తెమల్చండి వేగంగా."

"నేను రెడీ మామయ్యా" అన్నాడు చిట్టిబాబు.

"ఒరే చిట్టబ్బాయ్, నిన్నో మొన్నో బరొదిలిపెట్టిన కుర్రాడా! ఒరిష్టవాచీ ఉంటే తగల్చరా." అన్నాడు మందేశ్వర్రావు "లేకుంటే ఏ ఆడకూతురు నీవేపు చూస్తుందిరా?"

ముగురు మొగాళ్ళూ లేచేరు. ముగ్గురొక్కమారు బయలేరకూడదంది ముసలమ్మ. చిట్టిబాబు వీధిగుమ్మంలోకివచ్చి జట్కా కేకేసేడు. జట్కా రాగానే అల్లుడూ మామా జట్కా ఎక్కేరు.

"మందేశం, ఒరే, నువ్వుకూడా రావాల్రోయ్" అన్నాడు చిట్టి.

"నేనెందుకురా—సపోర్టు లేకపోతే పడిపోతావ్రటూ?"

"ఆఁ హాఁ—నువొచ్చి తీరాలిసుమా. ఇలాంటివాట్లో నీ బుర్ర మా గొప్పగా పని చేస్తుందిగదూ—బాబ్బాబూ."

"సరేలే. నేను సైకిలుతో మీ వెనకాలే ఒస్తాలే.

* * *

పెళ్లిచూపులైపోయినాయి. అమ్మాయిని వీక్షించారు. ప్రశ్నించారు. పాడించారు. నడిపించారు. కట్నాలూ ఖరాన్నత్తులూ లాంఛనాలూ స్థిరపర్చేరు. వారూ వీరూ తృప్తిపడ్డారు. ముహూర్తనిర్ణయానికి నెల్లాళ్లు వాయిదా వేశారు. అంతా లేచారు.

"ని పేరేమి టబ్బాయ్?" చిట్టిబాబుని అడిగాడు, అమ్మాయి తండ్రి.

"నా పేరు పిచ్చేశ్వర్రావంటారండి. ఆమ్మాయి పేరు—".

"అమ్మాయిపేరు బయ్యమ్మ"

"హా పిచ్చేశ్వర్రావూ! హా బయ్యమాంబా!" అంటూ గొణిగాడు మందేశ్వర్రావు. ★